18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
సోమవారం | 10 ఫిబ్రవరి 2025 | పేజీలు 9

# పాలారు ప్రాజెక్ట్ కల సాకారమయ్యేనా..!

గ్రహణం పట్టిన పాలారు ప్రాజెక్టుకు మోక్షం ఎప్పుడు..?



**కుప్పం ప్రాంత రైతుల జీవనదిగా పాలారు గుర్తింపు**

**ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ చూపితేనే సస్యశ్యామలం**

**శాంతిపురం, మేజర్‌న్యూస్:**

కర్ణాటక రాష్ట్రంలోని చిక్బల్లాపూర్ జిల్లాలోని నంది కొండలలో ఉధ్బవించి ఒక పాయగా మారి పాల నురుగులు కక్కుతూ ఆ రాష్ట్రంలోని చెరువులు, కుంటలు, వాగులను, నింపుకుంటూ, అక్కడి అన్నదాతల పంటలను సస్యశ్యామలం చేస్తూ, ఆంధ్రప్రదేశ్‌లోని పలమనేరు కుప్పం నియోజకవర్గాల ప్రాంతాల నుండి తమిళనాడు పరిధిలో నాలుగు జిల్లాల్లో పయనిస్తూ బంగాళాఖాతంలో కలుస్తోంది. సుమారు 350కిలోమీటర్ల తన ప్రయాణంలో ఈ నదీ జలాలను ఆయా పాదాలు పరీవాహక ప్రాంత రైతులకు సాగు, తాగునీటి వనరుగా మారుతోంది. ఇదిలా ఉండగా భారీగా పాలారు నదికి వరదలు వచ్చినప్పుడు ఆ వృథా జలాలు బంగాళాఖాతంలో కలుస్తుండడంతో దశాబ్దాల కాలంగా పాలారుకు అడ్డుకట్ట వేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. అందుకు వేదికగా కుప్పం నియోజక వర్గంలోని గణేష్‌పురం కోతుల కొండ వద్ద రెండు టీఎంసీల నీటిని నిలువచేసే ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టాలనుకుంది. కానీ ఈ ప్రాజెక్టు నిర్మాణంలో గత నాలుగు దశాబ్దాలుగా

మిగతా 8లో

## డీ వార్మింగ్ డేను విజయవంతం చేయండి



చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్

4 లో

## శాఖాహారం పట్ల మరింత అవగాహన కల్పించాలి:ఎమ్మెల్యే



5 లో

# రైటర్ల అష్టదిగ్బంధనంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం

**కీలకంగా వ్యవహరిస్తున్న ఆ ముగ్గురు**

**ప్రభుత్వ విలువలో 10 శాతం వీరికే**

**ఆధార్ కార్డులు.. డాక్యుమెంట్లు.. స్టాంప్‌ల పేరిట వేలకు వేలు హాంఫట్**

**గోపిలియంగా పనులు చక్కబెడుతున్న వైనం**

**ఫలాలు రైటర్లకు... అపవాదులు సబ్ రిజిస్ట్రార్‌కు**

**ఈ జలగల నుండి కాపాడాలని వేడుకుంటున్న తొట్టంబేడు జనం**

**విజిలెన్స్ అధికారులు దృష్టి సారిస్తే మరిన్ని అక్రమాలు వెలుగులోకి**




**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:**

సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి సమీపంలోని తొట్టంబేడు ప్రాంతం దినదినాభివృద్ధి చెందుతుంది. పట్టణీకరణ నేపథ్యంలో సమీపంలోని పొలాలకు సైతం ధరలు పెరిగాయి. ఎకరం పొలం కోట్లు విలువ చేస్తోంది. దీంతో తొట్టంబేడు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నిత్యం భూ లావాదేవీలతో జనంతో కిక్కిరిసి పోతుంది. దీన్నే ఆదాయ వనరుగా మలుచుకున్న

మిగతా 2లో

# విరబూసిన మామిడి పూతలు

**చిగురిస్తున్న రైతన్న ఆశలు**

**యాజమాన్య పద్ధతులు పాటించాలని నిపుణుల సూచనలు**

**పెనుమూరు, మేజర్‌న్యూస్:**

మామిడి పూతలు విరబూసాయి. రైతుల ఆశలు చిగురిస్తున్నాయి. వాతావరణం అనుకూలంగా ఉండటంతో చెట్టు నిండా పూతతో తోటలన్ని కళకళలాడుతున్నాయి. పూత నిలిచి కాయ కాస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నదాతలు సంబరపడి పోతున్నారు. రైతులకు కాసుల వర్షం కురిపించే తోతా పూరి, బంగినపల్లి చెట్లు అధికంగా పూతకొచ్చాయి. ఇతర రకాల చెట్లు 50శాతం పూతకు రాగా, మిగతావి ఇప్పుడిప్పుడే పూత కొస్తున్నాయి. జిల్లాలోని మామిడి రైతులు ఈ సీజన్ పై ఆశలు పెంచుకున్నారు. పూత, పిందే కాపాడుకోవడం కోసం ఎరువుల వేసి నీరు పారిస్తున్నారు. చీడ పీడల నుంచి రక్షించుకునేందుకు మందులు పిచికారి చేస్తున్నారు. సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించి పూతను సంరక్షించుకుంటేనే ఆశించిన దిగుబడి వస్తుందని



మిగతా 5లో

# మేము కూడా కాబోయే ఎమ్మెల్యేలం..
# ఓ కూటమినేత 'పతి' బెదిరింపులు

నియోజకవర్గంలో ప్రభుత్వ అధికారులకు బెదిరింపులు

**అవినీతి అధికారులకు వత్తాసు ఏంటి సార్ అని ఉద్యోగులు వేదనతో ప్రశ్నలు**

**మా అధినేత డిప్యూటీ సీఎం.. మీరు ఇక్కడ ఉండాలని ఉందా ? వెళ్ళాలని ఉందా ?**

**ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఉండటం లేదు కదా నా మాట వినాలి**

**ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వీరు లీలలు**



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు ఎవరు కూడా అనవసరమైన, వివాదాలు, విభేదాలకు పోకూడదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో కూటమి మూడు పార్టీల శ్రేణులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, కూటమి ప్రభుత్వ ఆశయాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో ఎవరు కూడా అనవసరమైన

మిగతా 5లో

# తాళమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణ శివారు ప్రాంతంలో ఉన్న గ్రామ దేవత శ్రీ శ్రీ తాళమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గూడూరు పట్టణ,పరిసర ప్రాంతాల్లో నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పొంగళ్ళు పొంగించి అమ్మవారికి ప్రసాదాలగా అందించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. గ్రామదేవత తాళమ్మకు ప్రసాదాలను ఈ పూజా కార్యక్రమాలను గ్రామదేవత ఆలయ కమిటీ చైర్మన్ చిట్టెం శ్రీనివాసులు గౌడ్,కమిటీ సభ్యులు,ఆలయ ప్రముఖుల పర్యవేక్షణలో జరిగాయి.



# దర్జాగా కబ్జా.. లక్షల్లో అద్దెలు..!

**అనేక పత్రికల్లో ప్రచురించిన పట్టించుకోని అధికారులు**

**రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డు పెట్టిన ఈ భూకబ్జాదారుడు లెక్క చేయడం లేదు**

**ఇతని పై ఎలాంటి చర్యలు లేవు?**




**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలము తుమ్మలగుంట గ్రామ లెక్క దాఖల సర్వేనంబర్ 18/2లో ప్రభుత్వ భూమిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి సంబదించిన వ్యక్తి దర్జాగా కబ్జా చేసి, బ్రాందీ షాపులకు లక్షల్లో అద్దెకు ఇస్తున్నారని చర్చించుకుంటున్నారు. ఆ వైసిపి వ్యక్తి ఎక్కడైతే ప్రభుత్వ స్థలాలు ఉంటాయో, (ఈ భూ కబ్జాదారుడు ఇప్పటికి తుమ్మలగుంట గ్రామ పంచాయతీలోనే నాల్గు స్థలాలు ప్రభుత్వ భూములకు ఆనుకొని కొనుగోలు చేసియున్నాడు)అక్కడ కొంత పట్టా భూమిని కొనుగోలు చేసి దానితో పాటు ప్రభుత్వ భూమిని కలుపు కొని ఆ భూమిని కోట్ల రూపాయలకు అమ్మి సొమ్ము చేసుకోవడమే ఇతని పని ప్రస్తుతం ఈ వ్యక్తి తుమ్మలగుంట, ఉప్పరపల్లి, క్రాస్ రోడ్డు వీఐపీ మెయిన్ రోడ్డు కు సెవెన్ హిల్స్ వైన్ షాపు వారికి ప్రభుత్వ స్థలంలో షెడ్లు వేసి మరీ, లక్షల్లో అడ్వాన్సు ఒక నెలకు బాడుగ రూ.1,00,000లు బాడుగ తీసుకున్నట్లు అనేక ఆరోపణలు, ఇలా ఆక్రమించుకున్న స్థలాల్లో, షెడ్లు వేసి రెంటుకు, లీజుకి ఇచ్చి ప్రతి నెల లక్షల్లో అద్దె వసూలు చేసుకుంటున్నాడు. అక్కడే ఉప్పరపల్లి సర్కిల్ పాంట్, చుట్టు ప్రక్కల చైతన్య కాలేజి మహిళా హాస్టళ్లు, గాయత్రి కాలేజి, ముఖ్యంగా మహిళా యూనివర్శిటీ కాలేజీలు ఉన్నాయి. అదే సర్కిల్ లో ఉద్యోగానికి వెళ్లే ఉద్యోగస్థులు, కాలేజీలకు, స్కూల్లకు వెళ్ళె ఆడ పిల్లలు ఆ బ్రాందీ షాప్ వద్దనే ఉదయం బస్సు వెక్కడము, తిరిగి సాయంత్రం బస్సు దిగడము జరుగుతుంది. వేరే అవకాశం లేదు ప్రతి రోజు ఎంతో ఇబ్బందికరంగా ఈ దారిలో రాకపోకలు సాగిస్తున్నారు. ఎందుకంటే అక్కడ బ్రాంది షాపులో తాగిన వారు మైకంలో అసభ్య పదజాలంతో మాట్లాడటం మహిళకు అడ్డుగా వెళ్ళడము. గొడవలు చేయడము రాత్రిపూట ఏమి జరుగుతుందో అన్న భయభ్రాంతులతో మహిళలు అటు వైపు వెళ్ళడము లేదు. హాస్టళ్లలో ఉన్న మహిళలు సాయంత్రం ఐతే తలుపులు, కిటికీలు,మూసుకొని బిక్కు బిక్కు మంటూ జీవించాల్సిన పరిస్థితి నెలకొంది.

ఎన్నో సార్లు అనేక దినపత్రికలో ఈ సెవెన్ హిల్స్ వైన్ షాపు గురించి వార్తలు కూడా వచ్చాయి. అయినప్పటికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఒకప్పుడు, కలెక్టర్లు సిద్దార్థ జైన్, ప్రద్యుమ్న, అక్కడ బ్రాంది షాపు పెట్టనివ్వలేదు. మహిళలకు ఇబ్బందులుంటాయని వీఐపీలు వచ్చి వెళ్ళె మార్గం కనుక అప్పుడు బ్రాంది షాపు లైసెన్సు కూడా రద్దు తగు చర్యలు తీసుకున్నారు. ఈ భూ కబ్జాదారుడు చంద్రమోహన్ రెడ్డి పై క్రిమినల్ కేసులు పెడతామని యచ్చరించారు. వారు ఇరువురు కలెక్టర్లు ఉన్నంత వరకు ఆ చాయలకు కూడా ఎవరు రాలేదు. ఇప్పుడు ఏకంగా ప్రభుత్వ స్థలంలో బ్రాంది షాపు ఏర్పాటు చేసి లక్షల రూపాయలు బాడుగలు దండుకుంటూ దర్జాగా ప్రభుత్వ భూమి అన్యాకాంతంచేసిన అడిగే వారే లేరనీ సమీప ప్రజలు, మహిళలు పెదవిరుచుకుంటున్నారు. ఈ భాగోతం పై అనేక పత్రికల్లో వార్తలు ప్రచురించిన సంబంధిత అధికారులు తమకేమీ కనిపించినట్లు వ్యవహరిస్తున్న తీరును చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి మహిళలకు, సమీప గ్రామాలు ప్రజల స్వచ్ఛ కు నాంది పలకాలని కోరుకుంటున్నారు.

# రైటర్ల అష్ట దిగ్బంధనంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

(మొదటిపేజీ తరువాయి)




తొట్టంబేడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం బయట ఉన్న రైటర్లు చెలరేగిపోతున్నారు. 8మంది రైటర్ల అష్టదిగ్బంధనంలో తొట్టంబేడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కునారిల్లుతోంది. ఫలితంగా భూ కొనుగోలు విక్రయితలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. వీరిలో మరీ ముఖ్యంగా ముగ్గురు రైటర్లు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. తొట్టంబేడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో భూ క్రయవిక్రయాలు జరపాలంటే తప్పకుండా వీరిని సంప్రదించాల్సిందే. లేకపోతే ఈ కార్యాలయంలో పని జరిగే పరిస్థితి లేని దుస్థితికి తీసుకొచ్చారు.

**ప్రభుత్వ విలువలో 10 శాతం వీరికే..**

తొట్టంబేడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం బయట ఉన్న ఎనిమిది మంది రైటర్లలో ప్రధానంగా ముగ్గురు రైటర్ల వ్యవహార శైలి తీవ్ర ఆరోపణలకు తావిస్తోంది. ఈ కార్యాలయంలో ఏం జరగాలన్న తామే అన్ని చూసుకుంటామని భూ క్రయవిక్రయదారుల నుండి వారి వారి భూమి విలువ చేసే మార్కెట్ వాల్యూ లో 10 శాతం వరకు వీరే కాజేస్తున్న వైనం ఎప్పుడో బహిర్గతమైనా.. ఇప్పుడు సర్వత్ర చర్చనీయాంసం అయింది. ఇక వీరి వద్దకు వచ్చే క్రయ విక్రయదారులకు పట్టుమని 15 నిమిషాలలో అయిపోయే పనికి వీరేదో తెగ కష్టపడి పోతున్నట్టుగా కలరింగ్ ఇస్తున్నారు. ఆధార్ కార్డులు కావాలని ఒకసారి.. డాక్యుమెంట్లు కావాలని మరోసారి.. సాయంత్రానికి స్టాంపుల పేరిట రూ. వెయ్యి రూపాయల్లో అయిపోయే పనికి 5000 రూపాయలకు పైగా వసూలు చేస్తున్నారు. అయ్యా ఇదేమిటని అడిగితే వారిని నిష్టూరంగా మాట్లాడడమే కాకుండా.. అసలు నీ పని ఈ కార్యాలయంలో ఎలా జరుగుతుందో చూస్తామని బెదిరిస్తుండడం గ్రహనీయం. ఇంత బరితెగించి మరి తొట్టంబేడు సబ్ రిజిస్టార్ కార్యాలయం బయట అక్రమ దందాకు తెర లేపిన వీరిపై సబ్ రిజిస్ట్రార్ అధికారి చర్యలు తీసుకుంటారా.. లేక ఉదాసీనంగా వదిలేస్తారా..? వేచి చూడాలి..

**గోపియంగా పనులు చక్కబెడుతున్న వైనం.. ఫలాలు రైటర్లకు అపవాదులు సబ్ రిజిస్ట్రార్‌కు.. తొట్టంబేడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని శాసిస్తున్న ఆ ముగ్గురు రైటర్లు ఎవరు..? రిజిస్ట్రార్ కార్యాలయంలో వీరు ఎవరెవరికి వాటాలు ఇస్తున్నారు.. ఇంత బాహాటంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారంటే.. వీరి వెనుక ఉన్న ఆ అధికారి ఎవరు..? కీలకంగా వ్యవహరిస్తున్న కింద స్థాయి సిబ్బంది కథ కమామిషి ఏమిటి.. ఇలా అన్ని ప్రశ్నలకు ఆధార పూరిత కథనాలతో పాఠకుల ముందుకు మరిన్ని కథనాలతో వస్తాం..**

**విజిలెన్స్ అధికారులు దృష్టి సారిస్తే మరిన్ని అక్రమాలు వెలుగులోకి..**

తొట్టంబేడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తమ కబంధహస్తాల్లో ఉంచుకున్న రైటర్లు కీలకంగా వ్యవహరిస్తున్న ఆ ముగ్గురు రైటర్ల విషయంలో విజిలెన్స్ అధికారులు దృష్టి సారిస్తే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. తొట్టంబేడు కార్యాలయం వద్ద దస్తావేజుల రైటర్లుగా జీవితాన్ని ప్రారంభించిన మీరు ఇప్పుడు కోట్లకు పడగలెత్తిన వైనం వెలుగులోకి తీసుకొస్తాం. ఎక్కడ ఎన్నెన్ని ఆస్తులు ఉన్నాయో బట్టబయలు చేస్తాం. ఆ ఆస్తులు ఎలా కూడా పెట్టారో సమాధానాలను అధికారులు రాబడతారా..?

# వైసీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తే గుణపాఠం తప్పదు




**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వైసిపి సానుభూతిపరులపై అక్రమంగా కేసులు పెట్టించి వారిపై దాడులు చేయిస్తున్నారని అక్రమంగా వైసిపి కార్యకర్తలను ఇబ్బంది పెట్టినా ఏ అధికారులను వదిలిపెట్టమని మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైకాపా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం గూడూరు మండలం మంగళ పూరు గ్రామంలో వైసిపి సానుభూతిపరుడు సతీష్ యాదవ్‌ను మాజీ మంత్రి ఆదివారం పరామర్శించారు. గూడూరు మండలం మంగళ పూరు గ్రామానికి చెందిన వైసీపీ సానుభూతిపరుడు సతీష్ యాదవ్ ను పోలీసులు ఎలాంటి కారణం లేకుండా కేసు ఉందని స్టేషన్ కు తీసుకువెళ్లి కొట్టి గాయపరిచారు. జరిగిన విషయాన్ని గూడూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు, గ్రామానికి చెందిన ఎద్దల నరేంద్ర రెడ్డి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి తెలియజేయడంతో ఆదివారం మాజీ మంత్రి కాకాణి ,ఎమ్మెల్సీ మేరీగ మురళి ధర్‌లు మంగళపూరు గ్రామానికి విచ్చేశారు. స్థానిక నాయకులు ఎద్దల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కొండూరు సునీల్ రెడ్డి, ఎంపీపీ గురవయ్యలు పార్టీ శ్రేణులతో కలిసి మాజీ మంత్రికి ఘన స్వాగతం పలికారు.

అనంతరం రాజశేఖర్ రెడ్డివిగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదుపరి సతీష్‌ని వాసానికి వెళ్లి యువకుడిని పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మాజీ మంత్రి కాకాణి ఈ సందర్భంగా మాట్లాడుతూ మంగళ పూరు గ్రామానికి చెందిన సతీష్ యాదవ్‌ను ఫ్లెక్స్ చించి వేశాడని అనుమానంతో పోలీసులు తీసుకువెళ్లి తీవ్రంగా కొట్టి ఎటువంటి కేసు నమోదు చేయకుండా గాయపరిచారని, ఇది అమానుషం అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వైసిపి కార్యకర్తలు సానుభూతిపరులపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అయితే వాటికి భయపడేది లేదని తెలిపారు. వైసిపి కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన అధికారులను తప్పక గుర్తుంచుకుంటామని అధికారం ఎవరికి శాశ్వతం కాదని ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని హెచ్చరించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కి ధైర్యం ఉంటే ఇప్పుడు ఎన్నికలు జరిపించాలని ప్రజల తీర్పు ఎలా ఉంటుందో తెలుస్తుందని సవాల్ విసిరారు.కార్యకర్తలకు ఏ ఇబ్బంది వచ్చినా వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ మేరీగ మురళి మాట్లాడుతూ రాజకీయాలు హుందాతనంగా చేయాలని కక్షపూరితంగా కేసులు పెట్టి గాయపరచడం మంచి పద్ధతి కాదని అన్నారు వైసీపీ క్యాడర్ ఎక్కడా చెక్కుచెదరలేదని ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంపీపీ బూదూరు గురవయ్య, కొండూరు సునీల్ కుమార్ రెడ్డి, గ్రామ సర్పంచ్ వసంత్ కుమార్ రెడ్డి, నాయకులు వాయిగండ్ల నాగరాజు,అట్ల శ్రీనివాసులు రెడ్డి, ఈదగాలి వసంత్ రెడ్డి, మెట్ట రాధారెడ్డి, దేగపూడి కృష్ణారెడ్డి, వాకాటి మస్తాన్ రెడ్డి, ఇందుకూరు జనార్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సంపత్ రెడ్డి, ఎస్కే సుభాన్, కొట్టు గోవర్ధన్, అల్లం వెంకట రమణయ్య, ఈదూరు ప్రసాద్, కొట్టు అశోక్, రవి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బోయకొండ గంగమ్మకు ప్రత్యేక పూజలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం, భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి బోయకొండ గంగమ్మ దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. ఇటు ఆంధ్రదేశ్ అటు కర్ణాటక, తమిళనాడు నుండి భక్తులు అధికంగా వచ్చారు. భక్తులు ఉదయం నుండి క్యూలైన్లలో అమ్మవారి మొక్కులు తీర్చుకోవడానికి బారులు తీరారు. ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి, ఉపకమిషనర్ ఏకాంబరం ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఉచిత ప్రసాదాల వద్ద తోపులాటలు లేకుండా అందరూ క్యూలైన్లో వెళ్ళి ప్రసాదాలు తీసుకొనే విధంగా సిబ్బందిని ఆదేశించారు. అమ్మవారి బలిపీఠం వద్ద జంతుబలులను, అక్కడ గల సౌకర్యాలను, అలాగే తలల వేలం వద్ద గల భక్తులతో చర్చించి వేలం సవ్యంగా జరుగుతున్నదా లేదా అనేవిషయాలపై, సిబ్బంది భక్తులతో మాట్లాడుతున్న తీరుపై భక్తులను అడిగి తెలుసుకున్నారు. కళ్యాణ కట్ట వద్ద భక్తులకు తలనీలాలు సమర్పించే భక్తులు టికెట్టు ద్వారానే తలనీలాలు సమర్పించాలనీ, ఎవరికీ అదనంగా పైకం చెల్లించవద్దని భక్తులకు తెలియజేశారు. అంతే కాకుండా అనునిత్యం సమాచార కేంద్రం నుండి ఆలయ ప్రాంగణంలో జేబుదొంగలున్నారని, తమ విలువైన వస్తువులు జాగ్రత్తగా చూసుకోవాలని భక్తులకు హెచ్చరికలు చేశారు. ఎవరికైనా ఏదైనా అసౌకర్యం కలిగినా, ఎవరైనా పిల్లలు తప్పిపోయినా పరిపాలనా కార్యాలయం ఎదురుగా గల సమాచార కేంద్రంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సూపరింటెండెంట్ రామనాథం, సుధాకర్ రెడ్డి, మణి ఉన్నారు.



# సీనియర్ క్రికెట్ టోర్నమెంట్ గెలిచిన గ్రావెల్ లెవన్స్



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కలవ కొండ గ్రామంలో మండల సీనియర్ క్రికెట్ టోర్నమెంట్ రెండు రోజులపాటు జరిగాయి. ఈ పోటీల్లో ఆదివారం జరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో సిలికా లెవన్స్‌పై గ్రావెల్ లెవన్స్ విజయం సాధించింది. 51 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కి దిగిన సిలికా లెవన్స్ 49పరుగులు చేయడంతో గ్రావెల్ లెవన్స్ విజయం సాధించింది.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండల వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాలలో, పాఠశాలల్లో జూనియర్ కళాశాలల్లో 4962 మంది పిల్లలకు ఆల్బెండాజోలు మాత్ర ఇవ్వబడునని. మాత్ర మధ్యాహ్న భోజనం తర్వాత నమిలి మింగించవలెను. ప్రైవేట్‌లో మాత్ర ఖరీదు 25 రూపాయలు. ప్రభుత్వంలో మాత్ర ఉచితంగా ఇస్తారని, నాలుగు రకాల నులిపురుగులు కలవు. నులిపురుగుల వలన రక్తహీనత కలుగుతుందని, తద్వారా బరువు పెరగక పోవడం, తరచూ అనారోగ్యానికి గురికావడం జరుగుతుందని డాక్టర్ పవన్ కుమార్ తెలియజేశారు.

# అంబేద్కర్ అడుగుజాడలో నడుద్దాం

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** మండలంలో స్థానిక అంబేద్కర్ భవనంలో ఆదివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని మండల దళిత నాయకులు తీర్మానించారు. ఈసారి వైభవంగా కనివిని ఎరుగని విధంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా చేయాలని నిర్ణయించుకున్నారు కార్యక్రమాలు మండలంలో ఉన్న బడుగు బలహీనవర్గాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీస్ అందరూ మమేకమై జరగబోవు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించడమైనది. ఈకార్యక్రమంలో డాక్టర్ జీవరత్నం చిత్తూరు చుడ జూనియర్ ప్లానింగ్‌ఆఫీసర్ షణ్ముగం, రామమూర్తి, వెంకటరమణ, జయపాల్, కంజేరి షణ్ముఖం, ఉమాపతి, బాలాజీ, నయనం పల్లె రవి, కొత్తకోట నాగరాజు, అమర్నాథ్, మురగయ్య, రాజేంద్ర, నాగరాజు పాల్గొన్నారు.



# గురు స్థానానికి ప్రత్యామ్నాయం లేదు

**పలమనేరు. మేజర్‌న్యూస్:** గురు స్థానానికి ప్రత్యామ్నాయం ఏదీ లేదని పూర్వ ఆచార్యులు శంకరయ్య పేర్కొన్నారు. ఆదివారం కళామందిరంలో జరిగిన గురువందనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ గురువులకు ఒకనాటి స్వేచ్ఛ నేడు లేకుండా పోయిందన్నారు. మరో అతిథి స్పందన ఫౌండేషన్ అధ్యక్షురాలు వి.శ్యామలమ్మ మాట్లాడుతూ గురువులు ఆదర్శంగా ఉండాలన్నారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసి నాదం నాయుడు మాట్లాడుతూ టీచర్లు సామాజిక స్పృహ కలిగి ఉండాలని అప్పుడే విద్యార్థులు కూడా అనుసరిస్తున్నారన్నారు. 40 సంవత్సరాలకు ముందు గురువుగా పనిచేసిన వారిని తులసినాదం నాయుడు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పుష్ప, రామచంద్ర, హరి ప్రసాద్, రాజేంద్ర, మునికృష్ణ, జ్యోతి, మల్లీశ్వరి, లోకనాథం, శ్రీహరి, గాలి బాబు, బాలాజీ, హరిబాబు, ధనమ్మ, శివయ్య, మణి, సుధాకర్, నరసింహారెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.



# సమన్వయంతో పేదల సమస్యల పరిష్కారానికి పనిచేద్దాం: ఎమ్మెల్యే

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** పేదల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలని గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన చిట్టమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో 39 లక్షల 81 వేల రూపాయలతో నిర్మించినున్న అదనపు భవన నిర్మాణానికి శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతనంగా నిర్మించనున్న అదనపు భవన నిర్మాణంలో స్టోర్, రిసెప్షన్, కంప్యూటర్ గదులతో పాటు మరుగుదొడ్లు, సమావేశ మందిరాలను నిర్మించనున్నట్లు తెలిపారు. భవన నిర్మాణ నాణ్యతలో రాజీ పడకుండా అధికారుల పర్య వేక్షణలో కాంట్రాక్టర్ పనులు చేపట్టాలన్న ఎమ్మెల్యే ఆరోగ్య కేంద్రం పరిధిలో సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు దువ్వూరు భారతి రెడ్డి, నాయకులు శ్రీపతిబాబు, మస్తాన్ రెడ్డి, చిట్టి రెడ్డి, రాజేష్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, కృష్ణారెడ్డి, కస్తూరయ్య, చెంచురామయ్య ఆచారి, కోటి సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో మనోహర్ గౌడ్, రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ నిరంజన్ కుమార్, ఆర్అండ్బి డిఈ చంద్రశేఖర్, స్థానిక వైద్యాధికారిని డాక్టర్ పద్మావతి, ఏపిఎం గున్నయ్య, హౌసింగ్ ఏఈ సుధీర్, పలు శాఖల అధికారులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





# పోటీల్లో గెలిచిన మొత్తాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగించడం అభినందనీయం ఎమ్మెల్యే

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలంలోని కలవ కొండలో సీనియర్ క్రికెట్ అసోసియేషన్ అద్వర్యంలో జరుగుతున్న క్రికెట్ పోటీల కార్యక్రమానికి గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ హాజరయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ పోటీల్లో గెలిచిన మొత్తాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగించడం అభినందనీయమని ఎమ్మెల్యే సునీల్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్ బాబు, అసోసియేషన్ అధ్యక్షుడు చేవూరు నాగరాజు,ఆర్గనైజర్లు మోహన్, రఘుబాబు, మధు పాల్గొన్నారు.



# మీరు ఎలక్ట్రికల్ బైక్ కొంటున్నారా జర జాగ్రత్త

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని కరణాల వీధిలో ఉంటున్న ఓ వ్యక్తికి చెందిన బ్యాటరీ వాహనం కాలిపోయింది. ఇంటి వద్ద వాహనానికి ఛార్జింగ్ పెట్టే సమయంలో పొగ రావడంతో ఆ వ్యక్తి కుటుంబ సభ్యులకు తెలిపారు. వారు వచ్చి చూసేలోపు వాహనం కాలిపోవడమే కాకుండా ఇంట్లో ఉన్న పలు వస్తువులు కాలిపోయాయి. ఏసి, ఇతర వస్తువులు పూర్తిగా కాలిపోవడంతో వాహనంతో కలిపి సుమారు రూ.2.50 లక్షలు నష్టం వాటిల్లునట్లు తెలుస్తోంది. ఇదే విషయమై జనసేన పార్టీ నాయకులు హెచ్ఎంటీవీతో మాట్లాడుతూ ప్రజలకు నష్టం కలిగించే వాహనాలు వాడొద్దని సూచించారు. బ్యాటరీ వాహనం కాలిపోవడంతో ఆ కుటుంబానికి భారీ నష్టం వాటిల్లిందని తెలిపారు.



# నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

## చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు

**చిత్తూరు క్రైం, మేజర్‌న్యూస్:** నేడు చిత్తూరు నగరంలోని స్థానిక ఏఆర్ పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున జిల్లా నలు మూలల నుంచి వచ్చే ఫిర్యాదు దారులు అర్జీలను జిల్లా ఎస్పీకి సమర్పించి తమ సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా సూచించారు.



# మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ముద్దు బిడ్డ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఆదివారం కుప్పం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కుప్పం మున్సిపల్ సర్వసభ్య సమావేశం ను ఏర్పాటు చేశారు. ఈ సభను ఉద్దేశించి ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పీఎస్ మునిరత్నం మాట్లాడుతూ జన నాయకుడు పోర్టల్‌ను పార్టీ కార్యాల యంలో ప్రజలు ఇచ్చే అర్జీలను నమోదు చేసుకుని నిర్దిష్ట సమయంలో పరిష్కారం చూపేందుకు పటిష్టమైన బృందాన్ని ఏర్పాటు చేసిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వపరంగా పరిష్కరించాల్సిన సమస్యలను పరిశీలించి పరిష్కరించే వ్యవస్థ ఏర్పాటు చేసి ఈ జన నాయకుడు పోర్టల్‌ని ప్రజల్లోకి మరియు ఇంటింటికి ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు రాజకుమార్, స్టేట్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ డాక్టర్ సురేష్ బాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, రాష్ట్ర స్థాయి నాయకులు టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం, క్లస్టర్ ఇన్చార్జిలు, కౌన్సిలర్‌లు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు, వార్డు అధ్యక్షులు, అనుబంధ కమిటి సభ్యులు, కార్యకర్తలు, తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## శాఖహారం పట్ల మరింత అవగాహన కల్పించాలి : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అహింసా ధ్యాన మహెూత్సవంలో భాగంగా తిరుపతి స్పిర్చువల్ సొసైటీ మెగా శాఖహార ర్యాలీ నగరంలో ఆదివారం ఉదయం నిర్వహించింది. ఈ ర్యాలీని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జెండా ఊపి ప్రారంభించారు. పుణ్యక్షేత్రమైన తిరుపతిలో ప్రశాంత వాతావరణం ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. మెగా శాఖాహార ర్యాలీ ద్వారా స్పిర్చువల్ సొసైటీ ప్రజల్లో శాఖాహారం పట్ల అవగాహన తీసుకురావడం అభినందనీయమని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరు యోగా, ధ్యానం తమ దిన చర్యలో భాగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆధునిక జీవనశైలితో పెరుగుతున్న ఒత్తిడిని జయించడానకి యోగా చక్కని పరిష్కారమార్గమని ఆయన తెలిపారు. నరేంద్ర మోది ప్రధానమంత్రి అయ్యాక యోగాను ప్రపంచవ్యాప్తం చేశారని ఆయన కొనియాడారు. తిరుపతి స్పిర్చువల్ సొసైటీ ప్రజల్లో ఆధ్యాత్మిక భావన పెంపొందించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన తెలిపారు. ఈ



కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మోహన్, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయలు, టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణా, కార్పొరేటర్లు నరసింహాచ్చారి, ఎస్ కే బాబు, పొన్నాల చంద్ర, బిజేపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, సింగంశెట్టి సుబ్బరాయులు, వరప్రసాద్, కూరపాటి సురేష్ కుమార్, కోదండ, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.









## పాతగుంటలో రంకేసిన కోడె గిత్తలు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం మండలం పాత గుంట గ్రామంలో ఆదివారం కోడె గిత్తలు యువకులపై రంకేసి పరుగులు తీసాయి. పాత గుంటలో జల్లికట్టు వైభవంగా జరిగింది. జల్లికట్టులో పాల్గొనడానికి వివిధ గ్రామాల నుండి కోడెగిత్తలను తీసుకువచ్చారు. కోడెగిత్తలకు అందమైన పట్టీలు కట్టి జనం పైకి వదిలారు. జన సమూహాన్ని చూసిన వెంటనే కోడెగిత్తలకు పౌరుషం ముంచుకొచ్చింది. యువకులపై రంకేసి పరుగులు తీసాయి. బహుమతులను దక్కించు కోవడానికి యువకులు కోడెగిత్తలను నిలువరించడానికి విశ్వ ప్రయత్నాలు చేశారు. ప్రయత్నంలో కోడగిత్తల కింద పడి పలువురు గాయపడ్డారు. కొంతమంది యువకులు కోడెగిత్తలను నిలువరించి బహుమతులను చేజిక్కించుకోవడంతో కేరింతలు కొడుతూ బయటకు వచ్చారు. జల్లికట్టు కారణంగా పాత గుంట గ్రామం జనసంద్రంగా మారింది.

## మేము కూడా కాబోయే ఎమ్మెల్యేలం... ఓ కూటమి నేత 'పతి' బెదిరింపులు

**మొదటిపేజీ తరువాయి....**

వివాదాల జోలికి, విభేదాల జోలికి వెళద్దు అని విజ్ఞప్తి చేస్తున్నాను. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలపై కానీ, కూటమి అంతర్గత విషయాలపై కానీ, పొరపాటున ఎవరైనా నాయకులు స్పందించినా సరే, జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు దయచేసి ఎవరూ కూడా ప్రతిస్పందనగా మీ వ్యక్తిగత అభిప్రాయా లు వెల్లిబుచ్చడం కానీ, బహిరంగంగా చర్చించడం కానీ చేయవద్దు. ఎంతో బాధ్యతగా 5 కోట్ల ప్రజల ఆశలను నెరవేర్చాలనే దృడ లక్ష్యంతో, ప్రతీ ఒక్కరూ చేయీ, చేయీ కలిపి నడవాల్సిన అవసరం ఉంది. ఈ మాటలు అన్నది ఎవరో కాదు సాక్షాత్తు జనసేన పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ( లేఖ ) ద్వారా జనసేన నాయకులు కార్యకర్తలు , జన సైనికులకు స్పెషల్ మీడియా ద్వారా తెలిపారు. అధినేత మాటలు ఇలా ఉంటుంటే స్థానిక నాయకులు అధినేత మాటలకే తూట్లు పొడుస్తూ తమకేమీ చెప్పలేదు, తమకేమీ వినపడలేదు, తమకేమీ తెలియదు అంటూ వ్యవహరిస్తూ చీకటి రాజకీయంగా వ్యవహరిస్తున్న "నియోజకవర్గ బాధ్యురాలి "పతి" ఈ నియోజకవర్గ బాధ్యురాలు "పతి" ఎవరనేగా అందరు సందేహం.

**వివరాల్లోకెళ్తే:** అధికారులకు "చంద్ర"గండ తమ మాటే వినాలంటూ అధికారులకు నిత్యం బెదిరింపులు. మేము కూడా ఏదో ఒక రోజు కాబోయే ఎమ్మెల్యేలమే... ఇప్పుడు మా పార్టీ అధినేత ఏపీ డిప్యూటీ సీఎం. ఆయన పార్టీలో ఉన్నాం కాబట్టి నేను చెప్పింది కూడా వేదమే అంటూ "వినూత్న"మైన బెదిరింపులతో మండల వ్యాప్తంగా అధికార పెత్తనం చెలా ఇస్తూన్న ఘటనలు రేణిగుంట మండలం తరచూ వినపడుతున్నాయు. అధినేత ఏమో రాష్ట్ర రాజకీయాల్లో అవినీతిపరుల, అవినీతి అధికారుల, అక్రమార్కుల భరతం పడుతుంటే రెండు ప్రముఖ పుణ్యక్షేత్రాలు మధ్యలో ఉన్న నియోజక వర్గంలో భిన్నంగా ఉంటుంది. కూటమి పార్టీలో ఉన్న, నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యుల "పతి" మాత్రం శ్రీకాళ హస్తి నియోజకవర్గంలొ పలు మండలాల్లో ప్రభుత్వ ఉద్యో గులుగా ఉంటూ అవినీతికి పాల్పడ్డా, అవినీతి అధికారు లకు వత్తాసు పలుకుతూ మండల స్థాయి అధికారులపై చిందులు వేస్తున్నరని కొందరు అధికారులు తీవ్ర స్థాయిలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మండలం కాదు కదా, ఈ నియోజకవర్గమే మాకొద్దు బాబోయ్ అంటూ పలు శాఖల ఉద్యోగులు తీవ్ర ఆవేదన చెందుతు న్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులకు అధికారం ఉంటుంది. శ్రీకాళహస్తి నియోజకవర్గం మరియు రేణిగుంట మండల కేంద్రంలో ఇందుకు భిన్నంగా పాలన, పరిపాలన, సాగుతోంది. నియోజకవర్గంలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధి కొద్దిరోజులు లేకపోయుసరికి అంతా మాదే, మేం చెప్పిందే చేయాలంటూ కూటమి పార్టీకి చెందిన నియోజకవర్గ బాధ్యరాల "పతి" అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈయన గారు చెప్పే పనులకు మాటలకు ప్రభుత్వ ఉద్యోగులు మాకేంటి బాబోయ్ ఈ కర్మ అంటూ తలలు పట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. రేణిగుంట మండలంలో అవినీతికి పాల్పడిన, నిర్లక్ష్య విధులు చేపట్టే కొంతమంది అధికారులకు వినూత్నమైన రీతిలో ఈ నాయకుడు అండగా నిలుస్తూ అలాంటి వారికి వత్తాసు పలకడం మండల వ్యాప్తంగా చర్చిని అంశంగా మారింది.

**నియోజకవర్గంలో ఎమ్మెల్యే అందుబాటులో లేడు కదా** అప్పుడు మా మాటే మీరు వినాల్సిందే. లేదంటే మీకు స్థాన చలనం చూడాల్సి వస్తుంది. మా పార్టీ అధినేత కూడా కూటమి ప్రభుత్వంలో కీలక పదవిలో ఉన్నాడు. మీరు ఇక్కడ విధులు నిర్వర్తించాలంటే మా మాట చచ్చినట్టు వినాల్సిందే అంటూ హుకుం జారీ చేయడంతో అధికారులు దిక్కుతోచక తలలు పట్టుకుంటున్నారు. కూటమి ప్రభుత్వంలో రెండు పార్టీ నాయకులు మాత్రం ఒకే తాటిపై నిలుస్తూ ప్రజలకు తమదైన శైలిలో సేవలందిస్తూన్నరు. ("కమలం" నేత) కూటమి ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ తనదైన రీతిలో పారదర్శక పాలన అందిస్తు ప్రజా సేవ చేసుకుంటూ పోతుంటే ముడో పార్టీ నేత "పతి" మాత్రం అంతర్గత బెదిరింపులకు పాల్పడుతూ అధికారులపై కరపెత్తనం చలాయించడంతో నియోజకవర్గం అంతా ఏమో కానీ రేణిగుంట మండలంలో తీరు మాత్రం చర్చనియాంశంగా ఉంది. వీరు తీరుతో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు అయితే ఈ మండల ప్రాంతంలో ఇలా అయితే మేము పనిచేయలేం అని అభివృద్ధికి ఆటంకం కలుగుతాయని ఉన్నత స్థాయి ఉద్యోగులు, కాదు గ్రామస్థాయి కార్యదర్శులు కూడా అడల్లెత్తిపోతున్నారట. ఈ మద్య కాలంలో మండలంలో తరచూ ఏర్పడతున్న "చంద్ర"గండంతో సతమతమయ్యే దానికన్నా మాకు ఈ మండలంలో పనిచేయడమే వద్దు మహాప్రభు అంటూ మరో చోటికి వెళ్లేందుకు కూడా వెనకాడము అనే పరిస్థితి రేణిగుంట మండలంలో చోటుచేసుకుంది. సాధారణంగా అధికార పక్షం పార్టీలో ఉన్నప్పుడు ప్రతిపక్ష పార్టీ నుండి అధికారులకు వత్తిళ్లు వస్తుంటాయి. కానీ ఇక్కడ మాత్రం కూటమి పార్టీ నేత నుండే అధికారులకు ప్రభుత్వ ఉద్యోగులు ఒత్తిళ్లు రావడంతో ఏం చేయాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్న ఉద్యోగులు.

**ఇటీవల చోటు చేసుకున్న ఘటన:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజలు ఓట్లేసి గెలిపించుకున్న ప్రజా ప్రతినిధి గత నెలలో వ్యక్తిగత కారణాలతో నియోజకవర్గానికి కొద్ది రోజులు దూరంగా ఉండటంతో ఇది అదునుగా చూసిన కూటమి పార్టీ నేత నియోజకవర్గ ఇన్చార్జ్ (పతి) రేణిగుంట మండలంలో కూడా మేము చెప్పిందే చేయాలంటూ బెదిరింపులకు పాల్పడుతున్న చోటు చేసుకుంటుంది. ఈ మండలంలోనే కాకుండా నియోజకవర్గంలో ఉన్న పొరుగు మండలాల్లో కూడా నియోజకవర్గ ఇంచార్జ్ "పతి" పెత్తనం తీవ్ర స్థాయిలో చెల్లరేగిపోతుందంటూ ప్రభుత్వ ఉద్యోగులు చెప్పుకోలేని రీతిలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మండలంలో అధికారులపై బెదిరింపులకు పాల్పడిన ఘటన చోటు చేసుకోలేదని ఈ కూటమి ప్రభుత్వంలో ఓ పార్టీ నాయకుడు బెదిరింపులు మాత్రమే అధికమవుతున్నాయని కలత చెందుతున్నారు. ఇదే తంతు గాని నియోజకవర్గ వ్యాప్తంగా మండల వ్యాప్తంగా గాని కొనసాగితే కూటమి ప్రభుత్వానికి ఏమో కానీ తెలుగుదేశం ప్రభుత్వానికి ప్రజల్లో వ్యతిరేకత రావడంలో ఎటువంటి సందేహమే లేదు అని పలువురు ప్రజలు నాయకులు, బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

# విరబూసిన మామిడి పూతలు

**మొదటిపేజీ తరువాయి....**

ఉద్యానశాఖ అధికారులంటున్నారు.

7,600 ఎకరాల వరకు పంట సాగు...

మండలంలో మామిడి పంట సాగు సుమారు 7600 ఎకరాల వరకు సాగు అవుతుందని అధికారులు అంచనా వేశారు. ఈ మామిడి పంటల్లో వందకు పైగా వివిధ రకాల మామిడి పండ్లు ఈ ప్రాంతంలో సాగవుతాయి. బంగారు వర్ణంలో నిగనిగలాడుతూ మధురమైన రుచిని కలిగి ఉండటంతో మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంటుంది. మెజార్టీ రైతులు రసాయనాలు, క్రిమిసంహారక మందులు ఉపయోగించకుండ సాగు చేస్తారు. దీంతో ఇక్కడి మామిడి కాయలకు పలు రాష్ట్రాల్లో మంచి డిమాండ్ ఉంటుంది.

మామిడిలో పూ మొగ్గ దశ నుండి కోత దశ వరకు

**సస్యరక్షణ చర్యలు:** మామిడి పంటలో పూత దశే కీలకం. పూతను రక్షించుకుంటేనే ఆశించిన దిగుబడి వస్తుందని ఉద్యాన శాఖ అధికారులంటున్నారు. తెగుళ్లపై అవగాహన పెంచుకుని వాటిని గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. ఇప్పటి నుంచే తగిన జాగ్రత్తలు చేపట్టాలి. మామిడి తోటల్లో రైతులు ప్రస్తుతం చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గూర్చి అధికారులు సూచిస్తున్నారు.

పూమొగ్గ ఏర్పడిన తరువాత పైపాటుగా ఎరువులు వేసుకోవాలి. చెట్టు వయసును బట్టి సాధారణంగా 500 గ్రాముల నుంచి ఒక కిలో యూరియా, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేపపిండితో కలిపి వేసిన తరువాత 15 రోజుల వ్యవధిలో 3-4 తడులివ్వాలి. పూత కాయ దశలో పంటను ఆశించే చీడ తెగుళ్లు, తేనె మంచు పురుగులు, పక్షి కన్ను తెగుళ్లు బూడిద తెగుళ్లు ఎక్కువ ఆశిస్తూ ఉంటాయి. వీటి నివారణకై క్లోరోపైరీఫాస్50 ఈసీ.2.0 మిల్లి ఒక లీటర్ నీటిలో కలిపి వీటితోపాటు 1500 పిపిఎం వేప నూనె కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. అలాగే2 మిల్లీలీటర్ల మ్యాంగో జాబ్ రెండు గ్రాముల క్లోరోద్ లోనిల్ రెండు గ్రాముల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి అన్నారు. మామిడిలో పచ్చిపూత దశలో ఆశించే తెగుళ్ల తేనె మంచు పురుగులు, పక్షి కన్ను తెగుళ్లు బూడిద తెగుళ్లు ఎక్కువ ఆశిస్తూ ఉంటాయి. వీటి నివారణకు బుప్రొ ఫెజిన్ 25 శాతం1.25 మిల్లీలీటరు హేక్సకోనోజల్ 2 మిల్లీలీటర్ అజాడీరెక్టేన్ 10000 పీ పీఎం1 మిల్లీలీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. అదేవిధంగా పూతలో నల్లపూస దశ ఆశించే తెగుళ్ల తేనె మంచు పురుగులు, తామర పురుగులు, ఆంత్రాకోనస్ తెగుళ్లు ఆశిస్తాయిని వీటినివారణకై బుప్రొ ఫెజిన్ 20 శాతం ఎసిఫేట్ 50 శాతం ఒక గ్రాము లీటర్ నీటిలో దయోఫినిట్ మిథైల్ ఒక గ్రాము లీటర్ నీటిలో కరౌండ్ జిమ్12 శాతం మ్యాంగో జాబ్ 63 శాతం 2.0 గ్రామం లీటర్ నీటిలో కలుపుకుని మందులను పిచికారి చేసుకోవాలి అన్నారు.

**ఇతర తెగుళ్లు:** ఆకుమచ్చ, పూతమాడు, నల్లమచ్చ తెగుళ్లు కూడా మామిడి చెట్లపై దాడి చేస్తాయి. తెగుళ్ల నివారణకు లీటరు నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్, 2.5 గ్రాముల మాంకోజెబ్ కలిపి పిచికారి చేయాలి. సస్యరక్షణ చర్యలు చేపడుతూనే ఎండలు ముదురుతున్నా కొద్ది క్రమం తప్పకుండా నీటి తడులు ఇస్తే మామిడిలో పూత, పిందె రాలకుండా ఉంటుంది.

**పిందెరాలడం... నివారణ చర్యలు:** పిందె కట్టిన నాటి నుంచి కాయ కోత వరకు అనేక కారణాల వల్ల మూడు దశల్లో పిందెలు, కాయలు రాలుతుంటాయి. పిందెలు రాలకుండా ఉండేందుకు చెట్లకు 20-30 రోజుల వ్యవధిలో రెండు, మూడుసార్లు నీటి తడులివ్వాలి. సాగునీటి సౌకర్యం లేని వారు యూరియా ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలి. పిందెల రాలుడు ఉధృతి ఎక్కువగా ఉంటే 4.5 లీటర్ల నీటిలో 1 మిల్లీలీటరు ప్లానోఫిక్స్ కలిపి స్ప్రే చేయాలి.





### పూతను సంరక్షించుకోవాలి
### -ఉద్యాన శాఖ అధికారి సాగారిక

మామిడి పంటకు వాతావరణం అనుకూలంగా ఉంది. ఈ యేడు తోటలు విరగబూసాయి. వచ్చిన పూతను సంరక్షించుకుంటేనే ఆశించిన ఫలసాయం దక్కుతుంది. మామిడి పూతలో ప్రతి పూల గుత్తిలో 4 వేల నుంచి 6 వేల పూలుంటాయి. ఇందులో 1-3 పూలే కాయగా వృద్ధి చెందుతాయి. పూత సంరక్షణలో వాతావరణ పరిస్థితులు, నీటి, పోషక యాజమాన్యం, పురుగులు, తెగుళ్ల బెడద, హార్మోన్ల లోపాలు ప్రధాన భూమిక పోశిస్తాయి. ఎలాంటి సమస్యలున్నా ఉద్యాన అధికారులను సంప్రదించాలి. తోటలను సందర్శించి సలహాలు, సూచనలిస్తాం.

# చేతి పంపు బోర్లను మరమ్మతు చేయించండి

**పాకాల, మేజర్‌న్యూస్:** మండలంలోని ఉప్పరపల్లి పంచాయతీ ఊట్లవారి పల్లెలో ప్రజల దాహార్తి తీర్చే చేతిపంపు బోర్లను మరమ్మతులు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ ఊట్లవారి పల్లె లో తాగునీరు దాహార్తి తీర్చే మూడు చేతి పంపు బోర్లు రిపేర్ అవడంతో గత సంవత్సరంలో బోర్ల రిపేరు నిమిత్తం బోరు నుంచి పైపులు వెలికితీయడం జరిగింది. బోరు మరమ్మతులు చేయడానికి మెటీరియల్ లేదని ఇన్ని రోజులు అధికారులు వాయిదా వేస్తు వచ్చారని అయితే గత వారంలో చేతి పంపు బోరుకు సంబంధించిన మెటీరియల్ వచ్చినప్పటికీ ఇంక ను అధికారులు స్పందించకుండా బోరులను మరమ్మత్తులు చేయలేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. వెంటనే ఆర్డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి మా గ్రామంలో చేతి పంపు బోర్లను మరమ్మత్తులు చేయించి ప్రజల త్రాగునీటి అవసరాలు తీర్చాలని వారు కోరుతున్నారు.



# శివయ్య సేవలో రాజస్థాన్ ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు రాజస్థాన్ రాష్ట్ర అల్వార్ నియోజకవర్గ శాసన సభ్యులు మహనాద్ బాలక్‌నాథ్‌జీ, శ్రీ శ్రీ 1008 మహనాద్ యోగి పీర్‌రామ్నాథ్ జీ మహారాజ్ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేసి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా హరిబాబునాయుడు జన్మదిన వేడుకలు

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి వీరేపల్లి హరిబాబు నాయుడు జన్మదినాన్ని చిత్తూరు పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆదివారం కేక్ కట్ చేసి, దుశ్శాలువతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడమైనది. ఆయనకు మరెన్నో ఉన్నత పదవులు రావాలని, పార్టీ కొరకు నిరంతరము సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మనోహర్ నాయుడు, రాము, జోష్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# రామగిరి ఆలయ అర్చకులు భౌతిక కాయానికి ఎమ్మెల్యే నివాళి



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** పిచ్చాటూరు మండలం రామగిరి శ్రీ వాలీశ్వర ఆలయ ప్రధాన అర్చకులు మోహన్ గురుక్కల్ శనివారం శివైఖ్యం చెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆదివారం ఉదయం రామగిరిలోని మోహన్ గురుక్కళ్ స్వకృహానికి చేరుకొని ఆయన బౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అతని కుమారుడు శంకర్ గురుక్కాల్‌ను, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ డీ ఇలంగోవన్ రెడ్డి, ఆరణియార్ ఆయకట్టు సంఘం చైర్మన్ రవి రెడ్డి, అడవి శంకరాపురం చెరువు ఆయకట్టు చైర్మన్ పద్దురాజు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడి మృతి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ప్రమాదవశాత్తు రాయల చెరువులో పడి యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. రామచంద్రపురం ఎస్సై రామాంజనేయులు వివరాల మేరకు రాయలచెరువు పేట గ్రామానికి చెందిన పి, లోకేష్ (23) సంవత్సరాలు వెరిటాస్ సైనిక్ స్కూల్ బస్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడు, యధావిధిగా శనివారం విధులు ముగించుకుని తన స్నేహితుడు లీలా కృష్ణను తనతో మోటార్ సైకిల్‌లో నెత్తకుప్పంలో ఇంటి వద్ద దించి తిరిగి స్వగ్రామానికి వస్తుండుగా ప్రమాదవశాత్తు రాయలచెరువులో పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్సై తన సిబ్బందితో ప్రమాద స్థలనికి చేరుకుని మృతదేహాన్ని చెరువులో నుంచి వెతికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం రొయ్య ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన కేసులో వ్యక్తి అరెస్ట్

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెట్టిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు పెద్దపంజాణి ఎస్ఐ సహదేవి తెలిపారు.తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా హైదరాబాదుకు చెందిన పాపన్న కుమారుడు కోడిపల్లి నాగరాజ అనే వ్యక్తి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటో మార్కింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందున అతనిపై వచ్చిన ఫిర్యాదు మేరకు అతనిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం పుంగనూరు జె ఎఫ్ సి ఎం కోర్టులో హాజరు పరిచినట్లు పెద్దపంజాణి ఎస్సై తెలిపారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం : డిఎస్పీ

- ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు
- బెల్ట్ షాపులు, గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు
- బహిరంగ ప్రదేశాల్లో మధ్య సేవిస్తే జైలు శిక్ష తప్పదు
- ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి



**సత్యవేడు, మేజర్ న్యూస్:** శాంతి భద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి పోలీసు అధికారులు, సిబ్బంది ప్రాధాన్యం ఇవ్వాలని డిఎస్పీ జి.రవికుమార్ సూచించారు.పిచ్చాటూరు పోలీస్ స్టేషన్ శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలోని దర్యాప్తు కేసుల స్థితిగతులతో పాటు నేరస్తుల అరెస్టులకు సంబంధించిన అంశాలను పరిశీలించి నేరస్తులకు శిక్ష పడేవిధంగా దర్యాప్తు చేపట్టాలని పుత్తూరు రూరల్ సిఐ.జి.రవింద్ర ఎస్.ఐ వెంకటేష్ కు సూచించారు.సర్కిల్ స్థాయి అధికారి తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను సందర్శిస్తూ అధికారులు, సిబ్బంది పనితీరుపై ఎప్పటికప్పుడూ పర్యవేక్షించాలన్నారు. కేసుల్లో దర్యాప్తు వేగవంతంగా జరిగేందుకు స్టేషన్ అధికారులకు సూచనలను అందించాలన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం నిబంధనలు మేరకు ఇసుక తరలించాలని సూచించారు. ప్రభుత్వ పనులకు తరలిస్తున్న ఉచిత ఇసుక పక్కదారి పడుతున్నట్లు దృష్టి కొచ్చింది. అటువంటి వారి పై నిఘా పెట్టి కఠిన చర్యలు చేపడతామన్నారు. ఇసుక, గ్రావెల్ తమిళనాడు తరలిస్తే వాహనాలు సీజ్ చేయడం తో పాటు యజమానులు పై కేసులు నమోదు చేస్తామన్నారు. డివిజన్ పరిధిలోని గ్రామాల్లో మద్యం బెల్ట్ షాప్ లు , గంజాయి విక్రయాలు పై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. గంజాయి మత్తులో యువత జీవితం నాశనం చేసుకోవద్దన్నారు .సులభంగా డబ్బు సంపాదించాలానే ఆలోచన తో యువత పెడదోవ పడుతున్నారు. తప్పడు మార్గం వెళ్లి జీవితం నాశనం చేసుకున్న అనంతరం మానసిక క్షోభ అనుభవంచాక ముందే తల్లిదండ్రులు పిల్లులు ప్రవర్తన పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమాజంలో మంచి నడవడికతో మెలాగేలా చూడాల్సిన బాధ్యత తల్లితండ్రులు పై ఉందిన్నారు. డివిజన్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవన్నారు.చోరీలు జరుగుతున్న నేపథ్యంలో రాత్రి పూట పది తర్వాత గుంపుగా సంచారం చేయడం, అనవసరంగా రోడ్లు పై రాత్రి పూట తిరగరాదున్నారు. అంటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణ చర్యల్లో భాగంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ తో ప్రయాణం చేయాలన్నారు. హెల్మెట్ ఉపయోగిస్తే ప్రమాదంలో ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చున్నారు. యువత రాత్రి పట్టణంలో బైకులపై అతివేగంగా వెళ్ళతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# జాతీయ బంగారు నంది పురస్కారం అందుకున్న కోగిలి భారతీ

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** విద్యార్థులతో ఆడుతారు విద్యార్థులతో పాడుతారు విద్యార్థుల పక్కన నేల మీదే కూ ర్చుంటారు. వాళ్లని అక్కున చేర్చుకొని పాఠాలు చెబు తారు. అందుకే అందుకే ఆ ఆమె విద్యార్థులకు ఇష్టం. ఆ విద్యార్థు లంటే ఆమెకు ప్రాణం. విద్యార్థిని విద్యార్థుల పట్ల ఒక స్నేహితురాలిగా ఉంటూ విద్యార్థులకు మంచి బోధన అం దిస్తూ విద్యార్థిని విద్యార్థులను తీర్చిదిద్దడంలో మంచి పేరు పొందారు. అందుకనేమో ఆమెకు జాతీయ ఉత్తమ బంగారు నంది అవార్డు పురస్కారం అందుకున్నారు .సూళ్లూరుపేట మండలం దామా నెల్లూరు పంచాయితీ. డేగ వారి కండ్రిగ గ్రామంలో ప్రాధమిక పాఠశాల 'ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న కోగిలి భారతీ. జాతీయ గుర్తింపు పొందిన తెలుగు కళా రత్నాలు సంస్కృతి సేవా సంస్థ ఆధ్వర్యంలో సూళ్లూరుపేట మండలం దామా నెల్లూరు పంచాయితీ. డేగ వారి కండ్రిగ గ్రామంలో ప్రాధమిక పాఠశాల 'ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న కోగిలి భారతీ అనే ప్రధానోపాధ్యాయురాలికి తెలుగు కళా రత్నాలు సంస్కృతి సేవా సంస్థ వారి సౌజన్యంతో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు విజయవాడలో అందుకున్నారు. తల్లి. తండ్రి ఇమ్మానుయేలు కూడా ఉపాధ్యాయుగా విద్యార్థులకు పాఠాలు నేర్పించారు. వారి బాటలో ఈమె కూడా విద్యార్థులకు విద్య నేర్పిస్తూ విద్యార్థిని విద్యార్థులను గొప్ప విద్యార్థులుగా తీర్చిదిద్దుతూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఈ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురా అలవాటు రావడంతో విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థుల, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆమెను అభినందిస్తున్నారు.





# స్పోర్ట్స్‌లో ప్రతిభ చాటిన ఈమాస్ విద్యార్థికి ఘనంగా సన్మానం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో గల, ఈమాస్ పాఠశాల యందు తొమ్మిదవ తరగతి చదువుతున్న, పీ మోక్షిత రెడ్డి ,జార?ండ్ రాష్ట్రం, రాంచీలో జనవరి 11 న జరిగిన, 68వ, నేషనల్ స్కూల్ గేమ్స్ 2025 నందు, లాంగ్ జంప్ ఈవెంట్లో, ఐదు మీటర్ల 32 సెంటీమీటర్లు లాంగ్ జంప్ చేసి సిల్వర్ మెడల్ సాధించి పలమనేరు ఖ్యాతిని ఉన్నత శిఖరాలపై నిలిపిన విద్యార్థిని మోక్షితారెడ్డి ఈ మాస్ పాఠశాలలో స్పోర్ట్స్ లో విద్యార్థులు రాణిస్తూ ఉండడం గమనార్హం దీని వెనుక అక్కడి పీఈటీ మాస్టర్ మరియు స్పోర్ట్స్ కోచ్‌గా పని చేస్తున్న షేక్ జలాల్ బాషా కృషి ఎంతో ఉందనేది వాస్తవం ఆయన కృషితో పాటు స్కూల్ ప్రిన్సిపల్ కద్ లిన్ జాకబ్ మేడం ప్రోత్సాహంతోనే ఈ మెడల్ సాధించడం జరిగిందని మెడల్ గ్రహీత విద్యార్థి మోక్షిత రెడ్డి తెలియజేశారు వీరందరి కృషిని గుర్తిస్తూ మోక్షితారెడ్డిని ఈరోజు పలమనేరు కాపీ బడ్డీస్ గ్రూపుకు చెందిన మిత్ర బృందం ఆ అమ్మాయికి స్పైక్ షూస్ బహుమతిగా ఇవ్వడం తోపాటు ఆ అమ్మాయికి తగు శిక్షణ ఇచ్చిన కోచ్ జలాల్‌ని ప్రత్యే కంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సాయి శ్రీ చైతన్య కాలేజ్ ప్రిన్సిపల్ కిషోర్ కౌన్సిలర్ బిఆర్సి కుమార్ ఉద్యోగ సంఘాల నేత లక్ష్మీపతి ఆర్మీ రామ్మూర్తి మార్కెట్ కమిటీ పూల లోకేష్ జలాల్ పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు ఒక విశిష్ట గుర్తింపు కార్డు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్రతి రైతుకు ఒక విశిష్ట గుర్తింపు సంఖ్యను కేటాయిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు మండల వ్యవసాయ అధికారిని వనిత వెల్లడించారు. ప్రతి రైతుకు రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా ఫార్మర్స్ రిజిస్ట్రీ పోర్టల్ నందు రైతు నమోదు కార్యక్రమం ఫిబ్రవరి 10 నుండి చేపట్టడం జరుగుతుందన్నారు. రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లి రైతు పేరు, గ్రామం, ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ లింక్ అయిన ఫోన్ నెంబర్ అందజేయాలి. రైతులు పూర్తి వివరాలు ఇచ్చిన నేపథ్యంలో వీరికి విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందుతారని తెలియజేశారు. రైతు సేవా కేంద్రాలకు వెళ్లలేని రైతులు సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా వివరాలు తెలియజేసి తద్వా రా ఓటీపీ ద్వారా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని ఆమె తెలిపారు. విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందిన రైతులు పంటల బీమా, పీఎం కిసాన్ యోజన, పంట నష్టపరిహారం, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ యంత్ర పరికరాలపై రాయితీలను పొందవచ్చునని రైతులకు వివరించారు. విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందిన రైతులు ఆ సంఖ్యను ఫోన్లలో సురక్షితంగా భద్రపరుచుకోవాలని, లేనియెడల పేపర్‌పై రాసి ఉంచుకోవాలని సూచించారు. గుర్తింపు సంఖ్యను మరిచిపోయిన రైతులు రైతు సేవా కేంద్రాలకు వెళ్లి రైతు యొక్క వివరాలను తెలియజేస్తే తిరిగి పొందవచ్చునని ఆమె అన్నారు. విశిష్ట సంఖ్యను పొందిన రైతులు ప్రభుత్వం అందించే పథకాలు, పంటల బీమా, పంట నష్టపరిహారం, వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచనలు సలహాలు, వ్యవసాయ పరికరాలపై రాయితీలను పొందవచ్చునని తెలిపారు. లేదంటే పథకాలను కోల్పోతారని తెలిపారు. ఈనెల 28వ తేదీ లోపు రైతులు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని మండలంలోని రైతులను వ్యవసాయ అధికారి వనిత కోరారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పాలారు ప్రాజెక్టు కల సాకారమయ్యేనా..!

(మొదటిపేజీ తరువాయి)




అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఒక అడుగు ముందుకు పది అడుగులు వెనక్కి వేస్తూ వచ్చాయి పాలార్ ప్రాజెక్టు నిర్మాణం కేవలం పత్రికలలో ప్రకటనలకు, కాగితాలకే పరిమితమైంది. ఇదిలా ఉండగా 2009లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడినప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఈ ప్రాజెక్టుపై డిపిఆర్ తయారుచేసి అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. 2007 డిసెంబర్ 6వ తేదీన కుప్పం నియోజకవర్గం పర్యటనకు అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విచ్చేశారు. వైయస్సార్ మానస పుత్రిక ఆరోగ్యశ్రీ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేందుకు కుప్పంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికి చిత్తూరు జిల్లా పరిషత్ అధ్యక్షులుగా ఉన్న ఎం.సుబ్రహ్మణ్యం రెడ్డి పాలార్ ప్రాజెక్టు ద్వారా కుప్పం నియోజకవర్గ ప్రజలకు జరిగే మంచిని వివరించారు. పాలారు ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సభాముఖంగా ముఖ్యమంత్రిని కోరారు. దీంతో పాలారు ప్రాజెక్ట్ నిర్మాణానికి సుమారు 50 కోట్ల వరకు నిధులు కూడా అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి మంజూరు చేశారు. ఈ నిధులతో అధికారులు పాలార్ ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనులను సైతం చేపట్టారు. కానీ అది కూడా కాస్త ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. కర్ణుడిచావుకు అనేక కారణాలంటూ పాలార్ ప్రాజెక్టు నిర్మాణం మొదలవగానే ప్రతిపక్షంలో ఉన్న నేతలు రాత్రికి రాత్రే ఈ ప్రాజెక్టు నిర్మాణం పై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టు ద్వారా స్టే విధించేలా చేయించారని కుప్పం ప్రజలు ఇప్పటికీ అంటుంటారు. తమిళనాడు ప్రభుత్వం అధికారులతో నేతలతో చర్చించి పాలార్ ప్రాజెక్టును ముందుకు తీసుకు వెళ్లాల్సింది పోయి ప్రాజెక్టు నిర్మాణానికి ఆ పార్టీ నేతలు అడ్డుకట్ట వేసి అపప్రద మూట కట్టుకున్నారని కుప్పం నియోజకవర్గంలో ఇప్పటికే జనం బాహాటంగానే అంటున్నారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపడితే తమ పార్టీకి ఇమేజ్ తగ్గుతుందన్న కారణంతోనే ఇలా చేశారని అధికార ప్రతిపక్ష నేతల మధ్య అసెంబ్లీలో వాగ్బాణాలు విసురుకున్న సందర్భాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా అనంతరం అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ స్థానిక రైతుల ప్రయోజనాల కోసం పాలారు నది జలాలను వినియోగించాలన్న లక్ష్యంతో 20 ఏళ్ల క్రితం 32 చోట్ల చెక్ డ్యాములు నిర్మించింది. ఈ చెక్ డ్యామ్లలో నీటిని నిల్వ ఉంచినట్లయితే స్థానికంగా ఆయకట్టు భూముల్లో రైతులకు పంటల సాగుకు, తాగునీటికి సమస్య ఉండదని టిడిపి ప్రభుత్వం భావించింది. దీంతోపాటు పాలారు నది జలాలను స్థానిక చెరువులకు తరలించి భూగర్భ జలమట్టాన్ని పెంచాలన్న సంకల్పంతో పాలారు ప్రాజెక్టు నిర్మాణాన్ని రెండు కోట్ల రూపాయలతో ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించింది. అనంతరం దానికి కూడా అడ్డంకులు ఏర్పడి ఎత్తిపోతల పథకం నిర్వహణ భారంగా మారింది. ఈ పథకంలో ఉపయోగించిన మోటార్లు పరికరాలు తుప్పు పట్టి పాడయ్యే దశకు చేరుకున్నాయి. ఇదిలా ఉండగా గతంలో అధికారంలో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం పై మళ్ళీ కదలిక తేవాలని ఆలోచన చేసింది. ఇందులో భాగంగా గత సంవత్సరం సెప్టెంబర్ 23న కుప్పం పర్యటనకు విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఎమ్మెల్సీ కెఆర్జె భరత్, ఎంపీ ఎన్ రెడ్డప్ప,జిల్లా పరిషత్ అధ్యక్షులు జి. శ్రీనివాసులు,రెస్కో అధ్యక్షుడు జిఎస్ సెందిల్ కుమార్‌లు పాలార్ ప్రాజెక్టు విషయాన్ని గుర్తు చేయగా ఆయన ఆగమేఘాల మీద ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని పాలార్ ప్రాజెక్టు నిర్మాణం లో ఎదురయ్యే అడ్డంకులు అవసరమైన న్యాయ కార్యకలాపాలను తమిళనాడు ప్రభుత్వంతో చర్చించి కుప్పం ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. దీంతో పాలార్ ప్రాజెక్ట్ నిర్మాణ నిర్వహణలో మళ్లీ కదలికలు మొదలయ్యాయి. దీంతో కుప్పం ప్రజల ఆశలు మళ్లీ పాలారు ప్రాజెక్టు రూపంలో చిగురించాయి. కానీ అనంతరం జరిగిన ఎన్నికల్లో వైసీపీ అధికారం కోల్పోయి టీడీపీ అధికారం లోకి వచ్చింది. స్థానిక ఎమ్మెల్యే అయిన నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా అవ్వడంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపడితే కుప్పం నియోజకవర్గ ప్రజలకు త్రాగునీరు రైతులకు సాగునీరు అంది సస్యశ్యామలం అవుతుందనడంలో అతిశయోక్తి లేదు.

# తెప్పపై ఆండాళ్ సమేత శ్రీ కృష్ణస్వామివారి విహారం





**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి గోవిందరాజస్వామి వారి తెప్పోత్సవాల్లో భాగంగా నాలుగోరోజు ఆదివారం సాయంత్రం ఆండాళ్ సమేత శ్రీకృష్ణ స్వామివారు తెప్పలపై విహరించి భక్తులకు అభయమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 10 నుండి 11 గంటల వరకు ఆండాళ్ సమేత శ్రీకృష్ణ స్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు.

ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు. అనంతరం సాయంత్రం 6.30 నుండి రాత్రి 8గంటల వరకు ఆండాళ్ సమేత శ్రీకృష్ణస్వామివారు తెప్పపై విహరించి భక్తులకు కనువిందు చేశారు. అనంతరం ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు. కాగా సోమవారం నుండి బుధవారం వరకు గోవిందరాజ స్వామి వారు శ్రీదేవి, భూదేవి అమ్మవార్లతో కలిసి తెప్పపై ఏడు చుట్లు చుట్టి భక్తులకు కనువిందు చేస్తారు. టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భజనలు, హరికథ, సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# మిట్టపాలెం మల్లాలమ్మ జాతర

**మల్లాలమ్మ జాతరకు హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని**

**మల్లాలమ్మ జాతరలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని**







**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం పరిధిలోని మిట్టప్యాలెం పంచాయతీ సమీపంలోని మేదర సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మల్లాలమ్మ తల్లి జాతరకు మేదర సంఘం సభ్యులు ఆహ్వానం మేరకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే పులివర్తి నానికి మేదర సంఘం సభ్యులు, మహిళలు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. మల్లాలమ్మ తల్లికి పట్టు వస్త్రాలు ఎమ్మెల్యే సమర్పించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు ఎమ్మెల్యే పులివర్తి నాని అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మలాలమ్మని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయు రారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను మేదర సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబు రాక

### దేవస్థానంలో విస్తృతమైన ఏర్పాట్లు - ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి వేడుకలు అంటే సాక్షాత్తు పరమేశ్వరుడే కైలాసం నుంచి దిగివచ్చి భూకైలాసంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి, లింగోద్భవం నాడు కొలువై ఉంటాడని భక్తులు ప్రగాఢ నమ్మకం. ఇంతటి మహోన్నితమైన శ్రీకాళహస్తి క్షేత్రం మహాశివరాత్రి వేడుకలకు ఫిబ్రవరి 21 నుంచి మార్చి మూడవ తేదీ వరకు 13 రోజులు పాటు నిర్వహించడానికి శ్రీకాళహస్తి దేవస్థానం సంసిద్ధమయింది, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి వేడుకలు మొట్ట మొదటి సారిగా తెలుగుదేశం పార్టీలో గత ఎన్నికలలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కనివిని ఎరుగని విధంగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన బొజ్జల సుధీర్ రెడ్డి తన బ్రాండ్ మహాశివరాత్రి వేడుకలలో చూపించుకునే విధంగా మహాశివరాత్రి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించడానికి కార్యాచరణ చేపడుతున్నారు. తనకు సమయం దొరికినప్పుడల్లా మహాశివరాత్రి ఏర్పాట్లను దేవస్థానం అధికారులు ఏవిధంగా నిర్వహిస్తున్నారో అధికారులతో కలసి పర్యవేక్షణ చేస్తూ. సలహాలు. సూచనలు అధికారులకు అందజేస్తూ సామాన్య భక్తులకు శీఘ్ర దర్శనం అయ్యే విధంగా కార్యాచరణ చేపడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మహాశివరాత్రి నాడు వచ్చే విఐపిలకు ప్రత్యేక సమయం కేటాయించి. ఆ సమయంలో మాత్రమే వీఐపీలు దర్శనం చేసుకునే విధంగా కార్యాచరణ చేపట్టానున్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా మహాశివరాత్రి 13 రోజులు శ్రీకాళహస్తీశ్వర స్వామి. జ్ఞాన ప్రసూనాంబిక అమ్మవార్లను దర్శించుకునే భక్తులకు ఉచిత లడ్డు ప్రసాదాన్ని అందజేసే విధంగా అదే విధంగా. స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు విభూది కుంకుమ అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు గాజులు జాకెట్ ఇచ్చి భక్తుని సంతృప్తి పరిచే విధంగా కార్యాచరణ రుపుదికుంటుంది, మహాశివరాత్రి వేడుకలకు గతంలో కాంట్రాక్ట్ పద్ధతి ద్వారా వేసే లైటింగ్ ఈసారి శాశ్వత లైటింగ్ కొనుగోలు చేసి వినూత్న రీతిలో ఎల్ఈడి స్క్రీన్ లతో, ఎల్ఈడి లైట్లు మహాశివరాత్రి వైభవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఎల్ఇడి స్క్రీన్లు వేయడంలో ప్రత్యేకంగా ట్రైనింగ్ అయిన ముంబై. మద్రాసు నుంచి నిపుణులైన ఎలక్ట్రీషన్ లు తెప్పించి. మహాశివరాత్రిని అత్యంత వైభవంగా నిర్వహించడానికి కార్యాచరణ చేపడుతున్నారు. ఈ మహాశివరాత్రి వేడుకలు అత్యంత వేడుకగా నిర్వహించడానికి రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. జిల్లా కలెక్టర్. ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బ్రహ్మోత్సవ%శీ% బడ్జెట్ 5 కోట్లతో ఆమోదం తెలిపారు. వీఐపీలు కోసం ప్రత్యేక దర్శనం వేళలు అమలు చేయాలని మంత్రులు, అధికారులు నిర్ణయించారు. వార్షిక బ్రహ్మోత్సవాలను డ్రోన్లు, 350 నుంచి 400 కెమెరాలతో పర్యవేక్షించను న్నారు. ఫిబ్రవరి 24, 25, 26 తేదీల్లో దర్శనానికి వచ్చే మహిళలకు గాజులు, అమ్మవారి కుంకుమ ప్రసాదం, జాకెట్ అందించాలని నిర్ణయించారు. ఫిబ్రవరి 27 వతేదీ ఆలయంలో ఉచిత దర్శనం సౌకర్యం కల్పించారు. ఆధార్ కార్డు ఆధారంగా వారికి ఉచితంగా దర్శనం కల్పించనున్నారు. చిన్నారులు తప్పిపోకుండా జియోట్యాగ్ చేయాలని, మంత్రులు సమీక్షా సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ మంత్రులు తీసుకున్న నిర్ణయాలు. బొజ్జల సుధీర్ రెడ్డి ఈ పర్యాయం చేసే మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవ నిర్వహించడానికి దోహదపడటంతో, మరొక అడుగు ముందుకు వేసి బొజ్జల సుధీర్ రెడ్డి ఈ పర్యాయం మహాశివరాత్రి వేడుకలలొ స్వామి వారి కళ్యాణానికి ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతులు మీదుగా పట్టు వస్త్రాలు అందజేసే విధంగా కార్యాచరణ చేపట్టడంలో నిమగ్నమై ఉన్నారు. ఎన్నడూ లేనివిధంగా మొట్ట మొదటి సారిగా ముఖ్యమంత్రి స్వామి. అమ్మవారు కళ్యాణానికి పట్టు వస్త్రాలను అందజేస్తే బొజ్జల సుధీర్ రెడ్డి తన బ్రాండ్ మరో సారి నిరూపించుకు నేటట్లు, తన ఆలోచన శైలితో పని చేస్తున్నారు. ఇలా ఈ పర్యాయం మహాశివరాత్రి వేడుకలను. నభూతో.. నభవిష్యత్. అన్న రీతిలో నిర్వహిం చేందుకు బొజ్జల సుధీర్ రెడ్డి అడుగులు వేస్తున్నారు. బొజ్జల సుధీర్ రెడ్డి ఆలోచన తగ్గిన విధంగా ఈ పర్యాయ మహా శివరాత్రి నిర్వహింపబడితే. గత పాలకులు హయాంలో శివరాత్రి ఏవిధంగా నిర్వహింపబడిందో. బొజ్జల పాలనలో శివరాత్రి ఏవిధంగా నిర్వహింపబడిందో దేశం మొత్తం మీద శ్రీకాళహస్తి మహాశివరాత్రి వేడుకలు నిర్వహణ చర్చనీయాంసంగా మారుతుంది. ఈ పర్యయం స్వామి అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు శభాష్ సుధీర ఇక మహాశివరాత్రి నీలాగా ఎవ్వరు చేయ లేరని అని చెప్పే విధంగా మహాశివరాత్రి వేడుకలు నిర్వహింప బడతాయని చెప్పడంలో. అతిశయోక్తి లేదు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి ఉత్సవాలు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి. వెంకటగిరి సులూరుపేట. సత్యవేడు. గూడూరు. తిరుపతి. నగిరి చుట్టు పక్కల ప్రాంతాలు ప్రజలకు పండగ వాతావరణంలో జరుగుతున్నడంతో ప్రతి గ్రామంలో పండగ వాతావరణంలా జరుగుతుంది.

### ఉర్దూ జేఏసీ అధ్యక్ష కార్యదర్శులుగా మహమ్మద్ అలీ, రహంతుల్లా ఏకగ్రీవ ఎన్నిక

**పలమనేరు మేజర్ న్యూస్ :** జిల్లా ఉర్దూ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా మహమ్మద్ అలీ, డాక్టర్ ఆర్ ఎస్ రహమతుల్లాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సాయంత్రం స్థానిక జడ్పి ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఉర్దూ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా శాఖ ఎన్నికలు నిర్వహించారు. ఈ కమిటీ గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ ఎం.డి నకీ వుల్లా ఖాన్, ఉపాధ్యక్షులుగా మునీర్ అహ్మద్, అన్సర్ భాష, కార్యదర్శిగా ఇలియాస్, అదనపు కార్యదర్శి గా ఖాదర్ బాషా, కన్వీనర్ గా రబ్బాని కో కన్వీనర్ గా ముబారక్, నిర్వాహక కమిటీ సభ్యులుగా ముక్తార్ అహ్మద్, షంషేర్, సాలెహ, ఎన్నికయ్యారు. అలాగే సలహా మండలి సభ్యులుగా మహబూబ్ బాషా, యాసీన్, మునాఫ్, కలందర్ భాష, ఏహాసానుల్లా, సాబ్జు సాహెబ్, పఠాన్ మహమ్మద్ ఖాన్ లు, ఎన్నిక కాగా మహిళా విభాగ సభ్యులుగా జరీనా బేగం ఎన్నికయ్యారు. ఉర్దూ జేఏసీ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో ఉర్దూ భాషాభివృద్ధికి తాము కృషి చేస్తామన్నారు. జీవో-117 పాఠశాలల మేజ్జింగ్లలో ఉర్దూ పాఠశాలలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.





## చెన్నై సైన్స్ మ్యూజియం సందర్శించిన విద్యార్థులు



**ఏర్పేడు మేజర్న్యూస్:** ఏర్పేడు మండలం రాజుల కండ్రిగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విజ్ఞాన యాత్ర లో భాగంగా విద్యార్థు లందరూ చెన్నై సైన్స్ మ్యూజియం, అష్టలక్ష్మి గుడి, మెరీనా బీచ్, స్నేక్ పార్క్ విద్యార్థులు తమ తల్లిదండ్రులతో సందర్శించడం జరిగింది. విద్యార్థులకు సైన్స్ యొక్క నమూనాలను దేశానికి తూర్పు వైపున గల బంగాళాఖాతం గూర్చి చక్కగా వివరించారు. అడియార్ సైన్స్ రీజినల్ సెంటర్లోని సైన్స్ నమూనాలను చక్కగా విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రత్నకుమార్. సుభాషిని, సర్పంచ్ చెంగల్ రాజు, విద్యా కమిటీ చైర్మన్ మంజుల. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభాకర్రాజు, కుమార్, షణ్ముగం, రమేష్, చెంగల్ రాజు, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంకా ఎంత కాలం నిర్ణయిస్తారు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలం ఆలత్తూరు సచివాలయ భవనం ఇంకెంతకాలం సాగుతుందని జనం చర్చించుకుంటున్నారు. వైయస్సార్ ప్రభుత్వం లో పూర్తిగా కానీ భవనం నిర్మాణానికి సమయం చాలా ఉండదు. గత ప్రభుత్వంలో 45 లక్షలు మంజూరు చేసినట్లు ప్రకటించారు. ఆ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఇప్పటివరకు పూర్తి చేయలేదు గ్రామస్తులు సచివాలయం ఉద్యోగులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మొండి గోడలు భవనంలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భవనం పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్‌కి సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటశదీర్ రెడ్డి ఆదేశానుసారం. ప్రభుత్వ మైనారిటీ సలహాదారులు. ఎంఏ షరీఫని రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వహక కార్యదర్శి షాకిర్ అలీ సన్మానించడం జరిగింది. షరీఫ్ తో ముస్లిం అభివృద్ధి గురించి మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు గతంలో మన ప్రభుత్వంలో ఇచ్చిన ప్రతి పథకాన్ని పునర్వించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి మరియు నారా లోకేష్ కి విన్నవంచవలసిందిగా. షాకీర్ అలీ కోరారు. ఈ సందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీ పథకాలన్నీ నిర్వహినయని మైనాయని. ఆంక్షలు పేరుతో దుల్హన్ పథకం రాకుండా పోయిందని. ఉర్దూ స్కూల్స్ పూర్తిగా శిథిలా వ్యవస్థకు వెళ్ళిపోయినాయని. ఇటువంటి అనేక సంక్షేమ పథకాలు వెనక్కు వెళ్లిపోయినాయని. ఉర్దూ భాషను ఉర్దూ స్కూల్స్ లో మన ముస్లిం సోదరులకు కౌన్సిలింగ్ చేసి ఉర్దూ భాషను అభివృద్ధి పరచాలని. స్కూల్లో పిల్లలను. పంపే విధంగా. స్కూల్ స్టెంథింగ్ పెంచాలని. తెలిపినారు. మన ప్రభుత్వం వచ్చినాకే ఉర్దూ స్కూల్స్ మీద దృష్టి పెట్టామని దానిలో భాగంగానే ప్రతి జిల్లాలో విజిట్ చేస్తున్నానని. నారా లోకేష్ ఆదేశాల మేరకుఎక్కడ ఏం లోపాలు ఉన్నాయని పర్యవేక్షిస్తూ దాన్ని కరెక్ట్ చేయడానికి చూస్తున్నామని. నారా లోకేష్ ఉర్దూ స్కూల్స్ ను ఉర్దూ భాషను అభివృద్ధి పరిచే విధంగా ప్రయత్నిస్తున్నారని ఎం ఏ షరీఫ్ తెలిపారు. అదేవిధంగా దుల్హన్ పథకం త్వరలోనే ముస్లిం సోదరులకు ఆంక్షలు లేకుండా దుల్హన్ పథకం అందజేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రయత్నిస్తున్నారని. త్వరలో ఆ శుభవార్త కూడా మన ముస్లింలు వింటారని. రంజాన్ తోఫా కావచ్చు. షాదీ మహల్



డెవలప్మెంట్ కావచ్చు. బరేల గ్రౌండ్స్ డెవలప్మెంట్స్ కావచ్చు. మసీదులో మౌజన్ ఇమాములకు జీతభత్యాలు కావచ్చుఇవన్నీ తప్పకుండా ముస్లిం సోదరులకు చేయడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ముస్లిం సోదరులకు ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదు. అని తెలిపారు. షాకిర్ అలీ మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో కూడా ముస్లిం సోదరులకు గతంలో మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో. షాదేమహల్స్ ఈద్గాలు అప్పుడు జరిగిన అభివృద్ధి తప్ప గతంలో ఏమి జరగలేదని . ఇప్పుడు మా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముస్లిం సోదరుల కోసం అన్ని విధాల సహకరిస్తున్నారని. ఇటీవలే ఈదులగుంట ఈద్గా సంబంధించిన అభివృద్ధి పనులు మరియు షాది మహల్ రిపేర్లు పూర్తి చేయిస్తానని. మా ఎమ్మెల్యే తెలిపారు. ముస్లిం సోదరులకు అన్ని విధాల నాన్న ఏ విధంగా సహకరించారు అదేవిధంగా ముస్లిం సోదరులకు అభివృద్ధికి సహకరిస్తానని మా ఎమ్మెల్యే తెలిపారని ప్రభుత్వ మైనారిటీ సలహాదారుఎం ఏ.షరీఫ్ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుమని చెప్పడం జరిగింది.

## ప్రతి రైతు విశిష్ట గుర్తింపు కార్డు నమోదు చేసుకోవాలి

**కార్వేటినగరం మేజర్న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రాష్ట్రంలోని ప్రతి రైతుకూ ఒక విశిష్ట గుర్తింపు సంఖ్యను ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రతి రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా ఫార్మర్స్ రిజిస్ట్రీ పోర్టల్ నందు రైతు నమోదు కార్యక్రమం 10.2.2025 నుండి చేపట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి హేమలత తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దీని కొరకు రైతులు ఏమి చేయాలి? రైతులు వెంటనే ఈ విధంగా నమోదు చేసుకోవాలి: రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్లాలి. మీ పేరు, ఊరు, ఆధార్ నంబర్, పట్టాదారు పాస్ బుక్కు , మరియు ఆధార్ కి లింక్ అయిన ఫోన్ నెంబర్ వివరాలను అందించాలి. నమోదు ప్రక్రియ పూర్తయ్యాక మీరు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందుతారు. ప్రత్యామ్నాయం వెళ్లలేకపోతే, సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వివరాలు చెప్పండి. ఓటీపీ ద్వారా మీ నమోదు పూర్తి చేసుకోవచ్చు. విశిష్ట గుర్తింపు సంఖ్య ఎందుకు అవసరం?(రైతు డిజిటల్ గుర్తింపు కార్డు) విశిష్ట గుర్తింపు సంఖ్య లేకపోతే మీరు ఈ పథకాలకు అర్హులు కాదు: పంటల బీమా, పీఎం కిసాన్ యోజన, పంటనష్ట పరిహారం, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ యంత్ర పరికరాలపై రాయితీలు, విశిష్ట గుర్తింపు సంఖ్య ఎలా భద్రంగా ఉంచాలి? ఆ సంఖ్యను ఫోన్లో సురక్షేతంగా భద్రపరచండి లేదా పేపర్పై రాసి ఉంచండి. గుర్తింపు సంఖ్యను మరిచిపోయినా, కేంద్రానికి వెళ్లి మీ వివరాలతో తిరిగి పొందవచ్చు. ప్రయోజనాలు ఈ సంఖ్య ఉన్న రైతులకు మాత్రమే ఈ సేవలు అందుతాయి: ఈ సమాచారాన్ని మన రైతులందరికీ చేరవేసేటట్లు గ్రామంలో ఉన్న యువతలు విద్యావేత్తలు వ్యవసాయ విధేయులు, రైతులు కోరుకుంటున్నాను, గమనిక: 28 ఫిబ్రవరి 2025 లోపల నమోదు చేసుకోవాలి.

### రైతులు ఫార్మర్ రిజస్ట్రాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలి

గుడిపల్లి, మేజర్న్యూస్: మండలంలోని రైతులకి విశిష్ట గుర్తింపు సంఖ్య ఇవ్వాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని రైతులు అందరూ కూడా మీ యొక్క ఆధార్కార్డు, పట్టాదారు పాస్ బుక్ మరియు ఆధార్ కి లింక్ అయిన ఫోన్ నెంబర్ ఉన్న మొబైల్ తీసుకొని మీ రైతు సేవా కేంద్రాలలో ఉండే గ్రామ వ్యవసాయ,ఉద్యాన ,పట్టు పరిశ్రమ సహాయకుల ద్వారా రైతు డిజిటల్ గుర్తింపు కార్డు సంఖ్య పొందవచ్చుని దీనిని ఈ నెల చివరి లోపు పొందగలరని మండల వ్యవసాయాధికారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశిష్ట గుర్తింపు సంఖ్య ఎందుకు అవసరం అనే దానిని వివరిస్తూ (రైతు డిజిటల్ గుర్తింపు కార్డు) విశిష్ట గుర్తింపు సంఖ్య లేకపోతే రైతులు పథకాలకు అర్హులు కాదని, పంటల బీమా,పీఎం కిసాన్ యోజన,పంటనష్ట పరిహారం,అన్నదాత సుఖీభవ ,వ్యవసాయ యంత్ర పరికరాలపై రాయితీలు ఉండవని తెలిపారు కాబట్టి రైతులందరూ కూడా ఫార్మా రిజిస్టర్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు.

ఏ విధంగా పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన వివరిస్తూ ఆధార్,మొబైల్,పట్టాదారు బుక్ తీసుకోని రైతు సేవా కేంద్రం (ఆర్ ఎస్ కె) వద్దకు వెళ్లాలి.మీ పేరు, ఊరు, ఆధార్ నంబర్, పట్టాదారు పాస్ బుక్కు వివరాలను అందించి నమోదు ప్రక్రియ చేసుకోవాలని తర్వాత విశిష్ట గుర్తింపు కార్డు పొందుతారని తెలిపారు. ప్రత్యామ్నాయ ఎంపిక: ఆర్ ఎస్ కె కి వెళ్లలేకపోతే, సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వివరాలు చెప్పి ఓటీపీ ద్వారా మీ నమోదు పూర్తి చేసుకోవచనారు.ప్రభుత్వం అందించే పథకాలు,పంటల బీమా, పంటనష్ట పరిహారం, వ్యవసాయ శాస్త్రవేత్తల సలహా, వ్యవసాయ పరికరాలపై రాయితీలు ఉంటాయి. కావున గుడుపల్లి మండలం లోని రైతులందరూ వెంటనే ఫార్మర్ రిజిస్ట్రీలో పేరును నమోదు చేసుకోవాలనీ లేనిపక్షంలో ప్రభుత్వం అందించే పథకాల ప్రయోజనాలు పొందే అవకాశాలు కోల్పోతారు అని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు.